ది.10-09-95 ఆదివారం సా॥ 6గం॥లకు డా॥రామనాథం 10వ సంవత్సర సంస్మరణ సందర్భంగ

# పౌరచైతన్యం -పోలీసు సంస్కృతి పై

ఛాంబర్ ఆఫ్‌కామర్స్‌హాలు (వరంగల్ గ్రెయిన్ మర్కెట్) లో సభ

పౌరహక్కుల నాయకుడు డాక్టర్ రామనాథాన్ని పోలిసులు హత్యచేసి సెప్టెంబరు 3.1995 నాటికి పది సంవత్సరాలైంది.

మానవ హక్కుల గురించి మాట్లాడడం ఈరోజు మనదేశంలో ఆమోదనీయమైంది. పౌరహక్కుల ఉద్యమకారుల మీద నిందలు, దాడులు పూర్తిగా ఆగిపోయాయని కాదు, అయితే పౌరహక్కుల గురించి మాట్లాడడమే తీవ్రవాదం అనే రోజులు పోయాయి. ఇష్టమున్నా లేక పోయినా పౌరహక్కుల భావనను గుర్తించక, గౌరవించక తప్పని పరిస్థితి దేశాన్ని ఏలే రాజకీయ అధినేతలకు, పోలీసు, సైనిక అధికారులకు దాపురించింది. దారిద్ర్యాన్ని రూపుమాపుతాం అని హామి ఇచ్చినట్లె ప్రజల హక్కులను గౌరవిస్తాం అని కూడా పాలకులు హామిలు ఇచ్చే రోజులు వచ్చాయి.

ఈ పరిస్థితిని సాధించడం కోసం తమస్వేచ్ఛను, జీవితాన్ని త్యాగం చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు. వారిలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం ఒకరు, సరిగ్గా 10 సం॥ల క్రితం తన క్లినిక్ లో ఉన్న రామనాథం ను పోలీసులు తరిమి కాల్చి చంపిన ఘటన మన కళ్ళముందు ప్రశ్నిస్తూ నిలిచే ఉంది.

ప్రజల తమ సమస్య సాధనకోసం జరిపే ప్రదర్శనలను, ధర్నాలను, భగ్నం చేసే పోలీసుల చర్యలను, ప్రజలు నక్సలైట్లకు సహకరించు తున్నారనె నెపం మీద '' ఊళ్ళ పై దాడులు చేసి భయానక పరిస్థితిని కల్పించే పోలీసులు దాడుల్ని 'ఎన్‌కౌంటర్' పేరుమీద అమాయకులను, సానుభూతి పరుల్ని కాల్చి చంపే పోలీసులు అమానుష హత్యలని, నిజాన్ని చెప్పించడానికి లాకప్పులలో పోలీసులు చేసిన హత్యలని ప్రశ్నించే పౌరహక్కుల సంఘం పోలీసులు 'మనోధైర్యాన్ని' భగ్నం చేసేదిగా పాలకులకు కనిపించింది. అందుకే రామనాథంను చంపినా హంతక పోలీసుల పై యిప్పటి వరకు కేసుపెట్టలేదు. పాలకుల వత్తాసును తమకు అనుకూలంగా మార్చుకొని రామనాథంను చంపినా ఆగిపోని పౌరహక్కుల గొంతును 5 ఏళ్ళ క్రితం ప్రభాకర్ రెడ్డిని కాల్చి చంపారు పోలీసులు. అయినా ప్రశ్నించడం ఆగిపోలెదు, ఆగిపోదుకూడా -దానికి సజీవ సాక్షంగా ఈనాడు వరంగల్‌లో పౌరహక్కుల సంఘం మాత్రమే ప్రశ్నించిన స్థితి నుండి ప్రజలు సొంతంగా ప్రశ్నించేస్థాయికి చైతన్యం ఎదిగిందనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి.

బూటకపు ఎదురు కాల్పులో తమ భర్తలను, కొడుకులను, మిత్రులను చంపారని నిబ్బరంగా చెప్పారు. పోలీసులు ఎన్ని విధాలుగా వేధించినా, నిర్బంధించినా, డబ్బులు ఎరగా చూపినా నిజం మాత్రమే చెబుతామని ముందుకొచ్చి మానవహక్కులు కమీషన్ ముందు చెప్పి హక్కుల చైతన్యాన్ని పెంచారు.

పోలీసుల మనోస్థైర్యాన్ని కాపాడటం పాలకులకు ఎంత అవసరమో ఆ పాలకుల ప్రయోజనాలు కాపాడటం పాలకులు గుండె బలాన్ని పెంచడము పోలీసుల కర్తవ్యం కూడా. అందుకే పోలీసులు రాజకీయ నాయకులకు, పెట్టుబడిదారులకు, వ్యాపారస్థులకు, 'స్టార్' ఆసు పత్రులకు విద్యావ్యాపారానికి రక్షణకవచంలా రేయి పగలు కష్టపడుతారు. ఇది మాత్రమే తమ ప్రజాసేవ' అని కీర్తించుతారు కూడా- ఈ సంస్కృతి నుండి మన వరంగల్ జిల్లాలో ధనిక కుటుంబాల్లో స్త్రీలు మరణించినప్పుడు 'మగవాళ్ళను' కాపాడిన ధీరులు మనపోలీసులు. అంతేకాదు భార్య చావుకు కారణమయిన భర్త పోలీసులకు కావలసినది ముట్ట జెప్పుకుంటె భార్య దగ్గరికే పంప గలిగిన యమదూతలు మన రక్షకభటులు.

జనగామ పట్టణంలోని ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు గత రెండేళ్ళుగా వరుసగా 4గురు చనిపోయినా అది కేవలం చనిపోయిన వారి ఖర్మ ఫలిత మనే వాదనను ప్రచారం చేస్తూ యాజమాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుటలో కునుకు కూడా తీయడం లేదు పోలీసులు. కాని గత సంవత్సరంన్నర గా తన కుమారుడు వేణు గోపాలును చంపింది ఆ కళాశాల యాజమాన్య మేనని గొంతుచించుకొని అలుపెరగకుండా పోరాటం చేస్తున్న ఆరెళ్ళ నాగభూషణంను చూసినప్పుడు హక్కుల చైతన్యం ఎంతగా విస్తరించిందో తెలుస్తుంది. తనకొడుకు పాముకాటువల్ల చనిపోలెదు యాజమాన్యమే పామై కాటేసిందని కొడుకు శవాన్ని చూసిన క్షణంనుండి 'అరుస్తున్నాడు '.

తనకొడుకును హత్యే చేశారని రుజువు చేయడానికి శవపంచనామా నుండి శవపరీక్ష వరకు ఆతర్వాత హంతకులపై కేసుమోపే వరకు ఒక ప్రక్క గొంతు పూడ్చుకు పోతున్నా 'హంతకులను శిక్షించండి, న్యాయాన్ని కాపాడండి' రాజ్యాంగ విలువల్ని నిలుపండని' గొంతు చించుకొని క్రిందిస్థాయి పోలీసు అధికారినుండి రాష్ట్రస్థాయి పోలీసు అధికారివరకు, డాక్టర్లతో, న్యాయస్థానంలో, చివరికి మంత్రులతో వాదించి కేసు దర్యాప్తు లేకుండా పోయే ప్రమాదంనుండి కోర్టు వరకు ఈడ్చిన నాగభూషణం పట్టుదలను చూస్తే హక్కుల చైతన్యం సంఘాలకే పరిమితంకాలేదనే దానికి సాక్ష్యం.

పాలకుల 'దుర్నీతిని' పోలీసుల ' ఆత్మ స్థైర్యాన్ని' ప్రశ్నించ డానికి పౌరహక్కుల సంఘాన్ని స్థాపించిన రామనాథం ప్రాణత్యాగం వృధా కాలేదని మహబూబాబాద్ పట్టణంలో గల్లాపట్టి నిలదీసిన మహిళల్ని, నిజం చెప్పడానికే పోలీసులనుండి తప్పించుకొని ఒంటరిగా 25 కి.మీ. దూరాన్ని అర్ధరాత్రి నడచి మానవహక్కుల కమీషన్ ముందుకు వచ్చిన షాపల్లి ఎల్లమ్మను, చనిపోయింది తనకొడుకే అయినా ఇలాంటి చావులు ఇంకొకరి కొడుకుకు కలుగకూడదని గొంతుచించు కుంటున్న నాగభూషణంలను చూస్తే తెలుస్తుంది.

డాక్టరు రామనాథం గారి ఈ 10వ సం॥రపు సంస్మరణ సభలో జనగామ పట్టణంలోని విద్వాన్ కళాశాలలోని విద్యార్థుల చావుల వాస్తవాల ఆధారంగా పోలీసు సంస్కృతి పౌరుల మరణాల పట్ల ఎలాంటి దుర్నీతిని అనుసరిస్తుందో చర్చించుకోడానికి, దీనిని నిరోధించడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

**వక్తలు :**

**బాలగోపాల్( APCLC ప్రధాన కార్యదర్శి)**

**ప్రజాకవి కాళోజి**

**ప్రొ. వాసిరెడ్డి భాస్కర్ రావు (K U C)**

**ఆరెళ్ళి నాగభూషణం (టీచర్)**

**బుర్ర రాములు ( APCLC స. కార్యదర్శి)**

ఇట్లు
ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం
వరంగల్.